సాక్షి 24/7
తూర్పుగోదావరి
గురువారం 21-6-2018
EAST GODAVARI
గరిష్ఠం 39.7°/ కనిష్ఠం 29.2°

# జేఎన్‌టీయూకేలో రేపు ఎంఎస్ఐటీ స్పాట్ అడ్మిషన్లు

**బాలాజీచెరువు (కాకినాడ సిటీ):** అమెరికా కార్నెల్ యూనివర్సిటీ, జేఎన్‌టీయూకే సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎంఎస్ఐటీ కోర్సు స్పాట్ అడ్మిషన్లు శుక్రవారం జేఎన్‌టీయూకేలో నిర్వహించనున్నట్లు ఆ కోర్సు ప్రిన్సిపాల్ ఎం.వీరభద్రయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండేళ్ల ఈ కోర్సుకు బీటెక్‌లో ఏ విభాగంలోనైనా ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని, ఈ ఏడాది బీటెక్ ఉత్తీర్ణులైన వారు కూడా హాజరుకావచ్చన్నారు. అడ్మిషన్లకు హాజరయ్యే అభ్యర్థులు సీఐహెచ్ఎల్ హైదరాబాద్ పేరిట రూ.పది వేల డీడీ, ఒరిజనల్ సర్టిఫికెట్లు వెంట తీసుకురావాలన్నారు. విద్యార్థినులకు వర్సిటీలో హాస్టల్ సౌకర్యం ఉందని, పూర్తి వివరాలకు 77998 34586కు సంప్రదించాలని ఆయన కోరారు.

**కాంట్రాక్ట్ అధ్యాపకుల నియమకానికి..**

జేఎన్‌టీయూకే ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ నియమాకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ జీవీఆర్ ప్రసాద్‌రాజు తెలిపారు. ఎంఈ, సీఎస్ఈ, పెట్రోలియం ఇంజినీరింగ్, పెట్రో కెమికల్, కెమికల్ ఇంజినీరింగ్, మ్యాథ్స్ విభాగాల్లో నియమాకాలు చేపడుతున్నామని తెలిపారు. పీజీలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు లైనవారు అర్హులన్నారు. అభ్యర్థులు బయోడేటాను ప్రిన్సిపాల్ జేఎన్‌టీయూసీఈకే ఃయహూ డాట్‌కామ్‌కు ఈ నెల 27వ తేదీలోగా పంపించాలని కోరారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ 30న నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

సాక్షి తూర్పుగోదావరి
Thu, 21 June 2018
epaper.sakshi.com/c/29698877